***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

**10 వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 23, 2016

## నోట్ల రద్దువల్ల ప్రజలు పడుతున్న కష్టాలు తొలగించాలి.

పెద్దనోట్లను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు వెంటనే తొలగించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఈ అనాలోచిత చర్యను నిరసించాలని వామపక్షాలు పిలుపునిస్తున్నాయి.

500,1000 రూపాయలు నోట్ల రద్దు ప్రకటించినప్పటి నుండి ఇప్పటి వరకు 70 మందికి పైగా మరణించారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, దినసరి వేతన కూలీలు, గ్రామీణ ఉపాధిహామీ కార్మికులు, రైతులు, మెజారిటీ గ్రామీణ ప్రజలందరూ నగదు లావాదేవీల పైనే ఆధారపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా నోట్లను రద్దుచేయడంతో వారి జీవనం స్థంబించింది. ముందస్తు కసరత్తు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కేంద్ర ప్రభుత్వం ప్రజలను కష్టాపాలుజేసింది. పెద్దనోట్లు రద్దు జరిగి 2 వారాలు అయినప్పటికీ కేవలం రద్దుచేసిన కరెన్సీలో 10శాతం మాత్రమే కొత్తనోట్లు అందుబాటులోకి వచ్చాయి. రోజువారీ జీవనానికి అవసరమైన నిత్యావసర వస్తువులు కొనుక్కోవడానికి కోట్లాదిమంది దేశ ప్రజలు కష్టాలు పడుతున్నారు. అందువల్ల పాత 500, 1000 రూపాయల నోట్లను డిసెంబర్ 30 వరకు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగి కొత్తనోట్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేవరకు చట్టబద్ధమైన, న్యాయ బద్ధమైన లావాదేవీలకు అనుమతించాలని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలకు కీలకమైన కో-ఆపరేటీవ్ బ్యాంకులలో నగదు మార్పిడికి అనుమతించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రభుత్వం అన్ని రకాల రైతుల రుణాలను రద్దుచేయాలని బ్యాంకులకు 11 లక్షల కోట్ల రూపాయలు రుణాలు ఎగ్గొట్టిన వారి ఆస్థులను జప్తు చేసి వసూలు చేయాలని విదేశాల్లో ఖాతాలు కలిగిన వారి పేర్లను బహిర్గతపర్చాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసించవలసిందిగా వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(పెనుమల్లి మధు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |